విద్యతోనే అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్
- టెన్త్‌లో ప్రతిభ కనబర్చిన యాదవ విద్యార్థులకు పురస్కారాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

బొడ్రాయిబజార్, మే 26 : విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, యాదవ విద్యార్థులు బాగా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, శ్రీకృష్ణ యాదవ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తియాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక ఐఎంఏ ఫంక్షన్ హాల్లో శ్రీకృష్ణ యాదవ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన 100 మంది విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. నిరుపేద, మధ్య తరగతి యాదవ కుటుంబాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. యాదవులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. సూర్యాపేట జిల్లా యాదవ విద్యార్థుల కోసం భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, నాయకులు రేఖాసత్యంయాదవ్, మర్యాద సైదులు, పోలెబోయిన నర్సయ్య, వజ్జె వీరయ్య, జటంగి వెంకటేశ్వర్లు, గొడ్డేటి సైదులు, చలపతిరావు, రాముయాదవ్, వర్రె సుధాకర్, సుంకరబోయిన వెంకన్న, భిక్షం, కాసం శ్రీనివాస్, మధు, వెంకటేశ్వర్లు, మల్లేశ్, నాగరాజు పాల్గొన్నారు.

రాయన్‌గూడెం చిన్నారికి వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు

వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధుల నుంచి ధ్రువపత్రం అందుకున్న సుతీక్ష

చివ్వెంల, మే 26 : మున్సిపాలిటీ పరిధిలోని కొండల్ రాయన్‌గూడెం గ్రామానికి చెందిన మోర నాగరాజు, స్వాతి దంపతుల కూతురు సుతీక్ష(12 నెలలు) తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్సులో పేరు నమోదు చేసుకుంది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఒక్క నిమిషం వ్యవధిలో మానవుని శరీర భాగాలు, ఫలాలు, కూరగాయలు, వాహనాలు, జంతువులు, పక్షులు, రంగులు గుర్తు పట్టిన అతి చిన్న వయసు కలిగిన బాలికగా రికార్డు నెలకొల్పింది. దాంతో సంస్థ నిర్వాహకులు ఆమె పేరును రికార్డుల్లో నమోదు చేసి ధ్రువపత్రాన్ని అందించారు. సుతీక్ష అతి చిన్న వయసులోనే ఈ ఘనత సాధించడంపై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

31న మారోజు వీరన్న వర్ధంతి సభ

వర్ధంతి సభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్.ఎస్, మే 26 : ఈ నెల 31న మండలంలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో నిర్వహించే కులవర్గ పోరాట సిద్ధాంత కర్త మారోజు వీరన్న 25వ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు కమ్యూనిస్టు పార్టీ రెవల్యూషన్ ఆఫ్ మారోజు ప్రతినిధులు తెలిపారు. ఆదివారం స్థానిక శుభం ఫంక్షన్ హాల్లో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూరి నర్సయ్య మాట్లాడుతూ నాడు వీరన్న కుల సంఘాలను ఏర్పాటు చేస్తూ బహుజన శ్రామిక వర్గ రాజ్య స్థాపన జరుగాలని ప్రజలను చైతన్య పరుస్తూ అనేక ఉద్యమాలను నిర్వహించారన్నారు. ఆయన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందన్నారు. కార్యక్రమంలో దడిపల్లి వెంకట్, వెంకన్న, బుక్కరాజు తిరుపతి, మాధవరెడ్డి, సందీప్, దుర్గం సైదులు, ప్రతాప్ పాల్గొన్నారు.

యువకుడి కిడ్నాప్..హత్య

- రాఘవాపురంలో ఘటన

వెంకన్న (ఫైల్)

సూర్యాపేట రూరల్/మోతె, మే 26 : యువకుడిని కిడ్నాప్ చేసిన దుండగులు.. పెట్రోల్ పోసి నిప్పింటించి దారుణంగా హతమార్చిన ఘటన మోతె మండలం రాఘవాపురంలో ఆదివారం వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కట్టంగూర్ మండలం రామచంద్రపల్లె గ్రామానికి చెందిన నందికొండ వెంకన్న అలియాస్ వెంకటేశ్ (26) మూడు సంవత్సరాల క్రితం జరిగిన హత్య కేసులో నిందితుడు. హత్య కేసులో వెంకన్న జైలుకు వెళ్లి సంవత్సరం క్రితం బెయిల్‌పై విడుదలయ్యాడు. గ్రామంలో ఉంటే గొడవలవుతాయని భావించిన తల్లిదండ్రులు ఆరు నెలల క్రితం సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఉన్న చిన్నమ్మ ఇంటికి పంపించారు. వెంకటేశ్ సూర్యాపేట పట్టణంలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ టేకుమట్లలో ఉంటున్నాడు. ఈ నెల 24 నుంచి వెంకటేశ్ కనిపించకుండా పోవడంతో అతను కిడ్నాప్‌కు గురయ్యాడని కుటుంబ సభ్యులు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రాఘవాపురంలో మృతదేహం లభ్యం

వెంకటేశ్ కిడ్నాప్ కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు అతడి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మోతె మండలం రాఘవాపురం గ్రామ శివారులో వెతకగా గుట్టలపై కాలిపోయిన మృతదేహం లభించింది. నిందితులు యువ కుడిని హత్య చేసి మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఆనవాళ్లు కనిపించకుండా చేశారు. కుటుంబ సభ్యులు అందించిన ఆధారాలతో అది వెంకటేశ్ మృతదేహంగా పోలీసులు ధ్రువీకరించారు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ రవికుమార్, సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ బాలు సందర్శించారు. మృత దేహానికి ఏరియా ఆస్పత్రి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు మోతె ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఓటు హక్కు వినియోగించుకోనున్న 51,497 మంది పట్టభద్రులు
- అన్ని కేంద్రాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే

మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, పక్కన ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట : డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామగ్రి సరి చూసుకుంటున్న పోలింగ్ సిబ్బంది

సూర్యాపేట, మే 26 : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అందు కోసం జిల్లా వ్యాప్తంగా 16 రూట్లల్లో 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు డివిజన్ల పరిధిలో 51,497 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారని, 19 సమస్యాత్మక కేంద్రాల లోపల, బయట వెబ్ కాస్టింగ్ చేస్తారని పేర్కొన్నారు. 16 మంది తాసీల్దార్లను సెక్టార్ అధికారులుగా నియమించామన్నారు. ఎన్నికల విధుల్లో 340 మంది సిబ్బంది పాల్గొంటున్నారని, పోలీసు బందోబస్తుతో ఆర్టీసీ బస్సుల్లో ఎన్నికల సామగ్రిని తరలిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 22 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది ఓటర్లు ఉన్నారని, అందుకు అక్కడ జంబో బాక్స్‌లు ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ ప్రియాంక, బీఎస్ లత, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, జడ్పీ సీఈఓ అప్పారావు, ఆర్‌డీఓ వేణుమాదవ్, సూర్యనారాయణ, జిల్లా అధికారులు శ్రీనివాసు, బాపూజీ, శ్రీనివాస్‌రాజు, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో పోలింగ్ బూత్‌లు, ఓటర్ల వివరాలు

డివిజన్	పోలింగ్ కేంద్రాలు	ఓటర్లు
సూర్యాపేట	31	26,152
కోదాడ	22	12,185
హుజూర్‌నగర్	18	13,160
	71	51,497

పటిష్ట పోలీస్ బందోబస్తు : ఎస్పీ

సూర్యాపేట సిటీ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. కలెక్టరేట్‌లోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద పోలీసు సిబ్బందికి బందోబస్తు ప్రణాళిక, విధి నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలపై సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏవైనా ఇబ్బందులు వస్తే స్టెకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలింగ్ బూత్‌ను మోబైల్ రూట్ వాహనాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్లవద్దన్నారు. జిల్లాలోని 71 కేంద్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, బూత్‌ల వద్ద 500 పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. 16 రూట్లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, 28 స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్, 8 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని, 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ రవి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, సీఐ రాజశేఖర్ ఉన్నారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 7 మండలాలు, రెండు మున్సిపాలిటీల్లో మొత్తం 13,160 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 8,975, మహిళలు 4,185 మంది. వీరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు నియోజకవర్గంలో మొత్తం 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్లు కీలకం

- కలెక్టర్ ఎస్ వెంకట్రావ్

సూర్యాపేట, మే 26 : ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని, వారంతా ఎన్నికల ప్రక్రియను నిరంతరం పరిశీలిస్తూ సజావుగా సాగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి మాట్లాడారు. జనరల్ అబ్జర్వర్ పర్యవేక్షణలో మైక్రో అబ్జర్వర్లు పనిచేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మంగా పరిశీలించి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభానికి ముందు బ్యాలెట్ బాక్స్‌లు ఖాళీగా ఉన్నాయా లేదా అనేది ఏజెంట్లకు చూపించాలని, పోలింగ్ ముగిసాక వాటిని సీల్ చేయాలని పేర్కొన్నారు. ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక పోలీస్ అధికారిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగేంత వరకు అప్రమత్తంగా ఉండాలని, ఏమైన సమస్య ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ ప్రియాంక, బీఎస్ లత, అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, మాస్టర్ ట్రైనీ రమేశ్ పాల్గొన్నారు.

సూర్యాపేట నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల వివరాలు

సూర్యాపేట, మే 26 : సూర్యాపేట నియోజక వర్గంలోని నాలుగు మండల కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలో 21 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.

మండలం	పోలింగ్ కేంద్రం సంఖ్య	పోలింగ్ కేంద్రం ఏర్పాటు స్థలం
ఆత్మకూర్(ఎస్)	435 /436	జడ్పీ హైస్కూల్
చివ్వెంల	437/438/439	జడ్పీ హైస్కూల్ (చివ్వెంల)
పెన్‌పహాడ్	446/447	జడ్పీ హైస్కూల్ (పెన్‌పహాడ్)
సూర్యాపేట	452/453/454/455	జడ్పీ హైస్కూల్ (బాలురు), మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా (సూర్యాపేట)
సూర్యాపేట	456/457/458/459/460/461	ప్రభుత్వ జూనియర్ కళాశాల , సూర్యాపేట
సూర్యాపేట	462	ఎంపీడీఓ కార్యాలయం, జమ్మిగడ్డ
సూర్యాపేట	463	డిప్యూటీ డీఈఓ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం , జమ్మిగడ్డ
సూర్యాపేట	464	పీఆర్ డిప్యూటీ డీఈఓ కార్యాలయం , జమ్మిగడ్డ
సూర్యాపేట	465	మండల సమాఖ్య భవన్ , జడ్పీ కార్యాలయం వెనుక, జమ్మిగడ్డ

ఎన్నికల బందోబస్తు విధుల్లో పాల్గొంటున్న పోలీసులు

ఎన్నికల సామగ్రిని బస్సుల్లోకి చేరవేస్తున్న మున్సిపల్ సిబ్బంది

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చిన వెంకటరెడ్డి

నేరేడుచర్ల, మే 26 : మండల కేంద్రంలో విద్యానగర్ యూత్ ఆధ్వర్యంలో సందినేని సురేశ్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగయ్య, శ్రీకాంత్, కరీముల్లా, సురేశ్‌రెడ్డి, శంకరాచారి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

2 నుంచి పీఓడబ్ల్యూ రాజకీయ శిక్షణ తరగతులు

- సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక

సమావేశంలో మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రేణుక

బొడ్రాయిబజార్, మే 26 : జూన్ 2, 3 తేదీల్లో సూర్యాపేటలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విక్రమ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో మోదీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మహిళలను రాజకీయంగా ఎదుగకుండా కేంద్రంలోని బీజేపీ మనువాద ధర్మాన్ని బలవంతంగా రుద్దుతున్నదన్నారు. పితృస్వామ్య విధానంతోనే మహిళలకు మేలు కలుగుతుందన్నారు. మోదీ విధానాలను తిప్పి కొట్టాలంటే మహిళలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని సూచించారు. సూర్యాపేటలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, కోశాధికారి సూరపు రేణుక, ఉపాధ్యక్షురాలు జయమ్మ, పద్మ పాల్గొన్నారు.

రేపు రామాయణంపై ప్రతిభా పరీక్ష

బొడ్రాయిబజార్, మే 26 : ఈ నెల 28న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ విజయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో రామాయణంపై ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, నాగవెల్లి దశరథ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు రామాయణంపై అవగాహన కల్పించి వారిలో మానవీయ విలువలు పెంచే ఉద్దేశంతో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 4 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు పరీక్షకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు సెల్ :9848749022ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా లింగమంతులస్వామి జాతర

ఆలయం వద్దకు బోనాలతో తరలివచ్చిన మహిళలు

ఆత్మకూర్.ఎస్, మే 26 : మండలంలోని గట్టికల్లు గ్రామంలో ఆదివారం లింగమంతులస్వామి జాతర ఘనంగా ప్రారంభమైంది. యాదవులు అధిక సంఖ్యలో తరలివచ్చి బోనాలు సమర్పించారు. గ్రామం నుంచి దేవునిబండపై ఉన్న ఆలయం వరకు వేలాది మంది మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. సోమవారం తెల్లవారుజామున బోనాల ప్రదక్షిణ, బలిపూజ నిర్వహిస్తారు. జాతర పరిసర ప్రాంతాల్లో దుకాణాలు వెలిశాయి.

మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామికి పవళింపు సేవ

స్వామి వారికి పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, మే 26 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న స్వామి వారి తిరుకల్యాణోత్సవాలు ఆదివారం పవళింపు సేవతో ముగిశాయి. ఉదయం స్వామి వారికి పుష్పయాగం, ద్వాదశ సేవలు, శృంగార డోలోత్సవం, పవళింపు సేవ, భక్తి సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, కుమ్మరికుంట్ల బదిరీనారాయణచార్యులు, ఆంజనేయచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, అనంతాచార్యులు, కుమ్మరికుంట్ల నర్సింహాచార్యులు, భక్తులు,ఆలయ స్సిబంది పాల్గొన్నారు.

మండల కేంద్రాల్లో పోలింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి

పాలకవీడు : జడ్పీహెచ్ఎస్‌లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తాసీల్దార్ శ్రీదేవి

మోతె : జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

పాలకవీడు, మే 26 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తాసీల్దార్ శ్రీదేవి తెలిపారు. ఆదివారం స్థానిక జడీ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. మండలంలో 879 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు చెప్పారు. పోలింగ్ సిబ్బంది కేంద్రానికి చేరుకున్నారని పేర్కొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

మోతె : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ హరిసింగ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, ఆర్ఐలు అజయ్‌కుమార్, మన్సూర్‌అలీ ఉన్నారు.

నాగారంలో

నాగారం : మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం తాసీల్దార్ బ్రహ్మయ్య పరిశీలించారు. మండలంలో మొత్తం 1088 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు చెప్పారు. అందుకోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఎన్నికల అధికారి రమణారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మద్దిరాలలో..

మద్దిరాల : మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తాసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. ఆదివారం ఆయన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. మొత్తం 1093 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు చెప్పారు.

నూతనకల్ : మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తాసీల్దార్ శ్రీనువాస్‌రావు, ఎంపీడీఓ సునీత ఏర్పాట్లను పర్యవేక్షించారు. మొత్తం 1335 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. వారి వెంట డీటీ శ్రీధర్, ఆర్ఐ ప్రసాద్ ఉన్నారు.

మేళ్లచెర్వు శివాలయంలో గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్ పూజలు

ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్‌ను సత్కరిస్తున్న ఆలయ అధికారులు

మేళ్లచెర్వు, మే 26: స్థానిక స్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్ ఆదివారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఆయన వెంట ఆలయ సిబ్బంది కొండారెడ్డి, నర్సింహారెడ్డి, గిరిజన సంక్షేమశాఖ అధికారులు ఉన్నారు.

వాటర్‌ట్యాంకర్ అందజేత

మఠంపల్లి, మే 26 : మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి సాగర్ సిమెంట్స్ పరిశ్రమ వారు ఆదివారం 5వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకర్‌ను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ జమాలుద్దీన్ మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు ఉచితంగా వాటర్ ట్యాంకర్‌ను అందించిన సాగర్ సిమెంట్ ఎండీ సమ్మిడి ఆనందరెడ్డి, మోహన్‌రెడ్డి, డీజీఎం హరిదాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొబ్బా రవీందర్‌రెడ్డి, పందిరి పుల్లారెడ్డి, చింతల వెంకటనారాయణ, మాగం నరసింహారావు, దేవపంగు అచ్చయ్య, కిషన్‌నాయక్, పెద్దారపు పున్నయ్య, సయ్యద్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పేరు మార్పు

నేను, వలికుప్పల చిన్న జంగయ్య @ చిన జంగయ్య వలికుప్పల, తండ్రి: వలికుప్పల బిక్షపతి, వయస్సు: 48 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇ.నెం. 2-100/2, భట్టిగూడెం గ్రామం, బీబీనగర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలియజేయునది ఏమనగా, ఆధార్ కార్డు మరియు పాన్ కార్డు ప్రకారం నా పేరు చిన్న జంగయ్య వలికుప్పల. అలాగ, పాస్‌పోర్ట్ ప్రకారం నా పేరు చిన జంగయ్య. కావున ఈ రెండు పేర్లు ఒకటే మరియు నాకు చెందినవే.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ఫలితమందించే ముందు తగిన కథలో క్షుణ్ణంగా విచారించు బోయలనెంబుగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు (అడ్వాన్స్ / డిపాజిట్) చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED

★Wanted Receptionist Part Time/ Full Time in Reputed Hospital at Nalgonda. Male/ Female, Qulifications: Graduation, Age: 23 to 40 yrs., Good English, Salary Negotiable, Walk-in-Interview On 30-05-2024 at 10 AM. Contact Cell: 9553755914, 9652522023.
NLG-00

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా దర్గపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638